ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 01.04.2026 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు ఉభయ సభల్లో ఈరోజు పలు కీలక బిల్లులపై చర్చ జరగుతుంది.
2. జనగణన-2027 మొదటి దశ ప్రక్రియ ఈరోజు నుండి అధికారికంగా ప్రారంభమవుతుంది.
3. మహారాష్ట్రలో 30 లక్షల రూపాయల రివార్డు ఉన్న 9 మంది నక్సలైట్లు నిన్న గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు.
4. ఐపీఎల్ లో భాగంగా నిన్న ముల్లాన్‌పూర్‌లో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ - గుజరాత్ టైటాన్స్ పై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

----------------------------

**PARLIAMENT TODAY**

పార్లమెంటు ఉభయ సభల్లో ఈరోజు పలు కీలక బిల్లులపై చర్చ జరగుతుంది. లోక్‌సభలో విదేశీ విరాళాల నియంత్రణ, వ్యాపార సౌలభ్యానికి సంబంధించిన బిల్లులపైన, రాజ్యసభలో భద్రతా దళాల పరిపాలన చట్ట సవరణలపై చర్చ జరగుతుంది.2010 నాటి విదేశీ విరాళాల నియంత్రణ అసలు చట్టాన్ని సవరించే ఈ బిల్లు, విదేశీ నిధుల వినియోగంలో పారదర్శకతను పెంచడం, ఎన్జీవోల రిజిస్ట్రేషన్ రద్దు అయినప్పుడు ఆ నిధుల ద్వారా సృష్టించిన ఆస్తుల నిర్వహణ కోసం ఒక "నిర్దేశిత అధికారిని" నియమించడం వంటి నిబంధనలను కలిగి ఉంది.

కేంద్ర సాయుధ పోలీసు దళాల బిల్లు 2026లో CRPF, BSF, CISF వంటి ఐదు ప్రధాన దళాల పరిపాలనను ఏకీకృతం చేయడానికి ఈ 'అంబ్రెల్లా చట్టం' ప్రతిపాదించబడింది. సీనియర్ నాయకత్వ పదవుల్లో IG, ADG, DG స్థాయిలు ఐపీఎస్ అధికారుల డెప్యుటేషన్ కోటాను చట్టబద్ధం చేయడం నియామక నిబంధనలను క్రమబద్ధీకరించడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

**NSD**

--------------------------

## REV. CENSUS 2027

జనగణన-2027 మొదటి దశ ప్రక్రియ ఈరోజు నుండి అధికారికంగా ప్రారంభమవుతుంది. ఈ జనభా లెక్కింపును రెండు దశల్లో నిర్వహిస్తారు.

ఈ జనగణనను డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పౌరులకు 'స్వీయ-గణన' సౌకర్యాన్ని కల్పించారు. ఈరోజు నుండి ఈ నెల 15వ తేదీ వరకు ప్రజలు ప్రభుత్వ వెబ్ పోర్టల్ ద్వారా 16 భాషల్లో తమ వివరాలను నేరుగా నమోదు చేసుకోవచ్చు. డేటా భద్రత విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినమైన చర్యలు చేపట్టింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈనెల 16 నుండి ప్రారంభమై మే 15 వరకు కొనసాగుతుంది. ఈ దశలో దేశంలోని అన్ని భవనాలు, నిర్మాణాలను జాబితా చేయడంతో పాటు, గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఆస్తుల వివరాలను సేకరిస్తారు. ప్రతి భవనానికి జియో-ట్యాగింగ్ చేయడంతో పాటు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. కర్ణాటక, ఒడిశా, మిజోరం, గోవా వంటి 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ ప్రక్రియను మొదటగా చేపడతాయి. మిగిలిన రాష్ట్రాలు మే నుండి ఆగస్టు మధ్య కాలంలో పలు విడతల్లో ఈ పనులను పూర్తి చేస్తాయి.

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే రెండవ దశలో, వ్యక్తిగత వివరాలైన వయస్సు, లింగం, వృత్తి, అక్షరాస్యత, కుల వివరాలను సేకరిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం 11 వేల 718 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. సుమారు 30 లక్షల మందికి పైగా ఎన్యూమరేటర్లు, అధికారులు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారు.

**NSD**

--------------------------

## PM-GUJ MUSEUM

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న గుజరాత్ లో 19 వేల 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సనంద్ లో కేన్స్ సెమీకండక్టర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ.... కొత్తగా ప్రారంభమైన ఓ-శాట్ ప్లాంట్ చేసే ఉత్పత్తి సెమీకండక్టర్స్ రంగంలో ముఖ్యమైన విజయమని తెలిపారు. ఒక్కో మోడల్ లో 17 రకాలైన చిప్ లు తయారై కాలిఫోర్నియాలోని అల్ఫా,

ఒమెగా సెమీకండక్టర్ కు సరఫరా అవుతాయన్నారు. సెమీకండక్టర్స్ రంగంలో మనదేశం ముఖ్య భాగస్వామిగా ఆవిర్భవిస్తున్నదని తెలిపారు. మనకు అవసరమయ్యే సెమీకండక్టర్లను దేశీయంగానే తయారు చేసుకొనే పరిస్థితులు ఏర్పాటు చేస్తున్నట్లు నరేంద్ర మోదీ వివరించారు.

**S/B – PM MODI**

**NSD**

-------------------------

**MAHA -NAXAL SURRENDER**

మహారాష్ట్రలో 30 లక్షల రూపాయల రివార్డు ఉన్న 9 మంది నక్సలైట్లు నిన్న గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు.

2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రకటించిన కొద్ది రోజులకే ఇది ఒక ముఖ్యమైన పరిణామం. నిన్న జరిగిన ఈ లొంగుబాటుతో, గడ్చిరోలి జిల్లాలో లొంగిపోవాల్సిన నక్సలైట్ కేడర్‌కు చెందిన వారు కేవలం ఆరుగురు మాత్రమే మిగిలి ఉన్నారని గడ్చిరోలి పోలీస్ సూపరింటెండెంట్ నీలోత్పల్ తెలిపారు. నిన్న లొంగిపోయిన తొమ్మిది మంది నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి ప్రాంతీయ కమిటీ జాతీయ కమిటీలలో పనిచేస్తున్నారు.

**NSD**

-------------------------

**CENTRE-FC GRANTS**

ఎనిమిది రాష్ట్రాలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద కేంద్ర ప్రభుత్వం 2 వేల 461 కోట్ల రూపాయలు విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఛత్తీస్ గఢ్, గుజరాత్, మధ్యప్రదేశ్, పంజాబ్, సిక్కిం రాష్ట్రాల పంచాయితీలకు టైడ్ గ్రాంట్లు విడుదల చేసింది. త్రిపుర, సిక్కిం, ఒడిస్సా, హిమాచల్ ప్రదేశ్ లకు టైడ్, అన్ టైడ్ 2 గ్రాంట్లను విడుదల చేసింది. మధ్యప్రదేశ్ కు 945 కోట్లు, గుజరాత్ 764 కోట్లు, ఛత్తీస్ గఢ్ కు 387 కోట్లు, పంజాబ్ కు 332 కోట్లు, ఒడిస్సా కు 35 కోట్లు, హిమాచల్ కు 14 కోట్లు, సిక్కింకు 10 కోట్లు, త్రిపురకు 68 కోట్లు విడుదల చేసినట్లు పంచాయితీ రాజ్ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------
**PIYUSH GOYAL PRESS MEET**
తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత పీయూష్ గోయల్ చెన్నైలో డీఎంకే ప్రభుత్వ వైఫల్యాలపై 'ఛార్జ్ షీట్' పేరుతో రూపొందించిన పత్రాలను నిన్న విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ఛార్జ్ షీట్ ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలు తమిళనాడు రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు, పెరుగుతున్న నేరాలు, ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో డీఎంకే ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. డీఎంకే ప్రభుత్వం కేవలం వారసత్వ పాలన పైనే ఆసక్తి చూపుతోందని, దీనివల్ల ప్రభుత్వ పనితీరు బలహీనపడిందని గోయల్ అన్నారు.

**NSD**

--------------------------
**REV. KOLKATA – HC**
పశ్చిమ బెంగాల్ లో ఎన్నికల కమీషన్ పెద్ద ఎత్తున అధికారులను బదిలీ చేయడాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ నాయకులు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కలకత్తా హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. పార్టీకి చెందిన లోక్ సభ సభ్యుడు కళ్యాణ్ బెనర్జీ పిటిషన్ దాఖలు చేయడమే కాకుండా కేసుపై వాదనలు కూడా వినిపించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా తనకున్న అధికారాలకు లోబడి ఎన్నికల కమీషన్ బదిలీలు చేసిందని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

**NSD**

--------------------------
**IPL**

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా నిన్న ముల్లాన్‌పూర్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ - గుజరాత్ టైటాన్స్ పై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, మొదట

బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ మరో 5 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. పంజాబ్ కింగ్స్ తరపున కూపర్ కానలీ 72 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకున్నారు.
కాగా ఈరోజు లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ - ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

--------------------------

**IMD- WEATHER**

మహారాష్ట్ర, మరాఠ్వాడ, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, విదర్భ ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తూ.. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈరోజు కోస్తా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో కూడా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

**TRIPTI::JAIRAJ MP-I 01.04.2026**

**REV. CENSUS 2027**

The first phase of Census-2027, world's largest population census exercise will begin from today. The census will be conducted in two phases, House Listing (HLO) and Population Enumeration (PE), with March 1, 2027, fixed as the reference date. For the first time, the Census will be conducted digitally with the option of Self-Enumeration, which will be held from today till 15th of this month. House Listing and Housing Census will begin from 16th April and will be carried untill 15th May. The HLO will involve listing all buildings and structures and collecting information on housing conditions, amenities, and assets. It will also include geo-tagging of buildings and assigning a unique identification number to each structure.

Eleven states and Union Territories including Andaman and Nicobar Islands, Goa, Karnataka, Lakshadweep, Mizoram, Odisha, Sikkim and NDMC area and Delhi Cantonment Board of National Capital will **undertake the HLO process.** Nine States and UTs will conduct it in May, three in June, two in July, and two in August.

The Self-Enumeration exercise is a secure web-based facility through which citizens will be able to directly enter their details online in 16 languages before the door-to-door survey. Government has made all necessary provisions to ensure data security. More than three million enumerators, supervisors, and other officials will be involved in Census 2027 across the country. The second phase, which is Population Enumeration will be conducted during February next year. It will focus on collecting individual-level data, including age, gender, occupation, literacy and caste details. The Centre has approved an outlay of over 11 thousand 718 crore rupees for Census 2027. Registrar General and Census Commissioner Mritunjay Kumar Narayan informed in a press briefing that administrative boundaries were frozen as of January 1, 2026, and a pre-test of the first phase was conducted across all states and union territories in November last year.

For snow-bound regions such as Ladakh, Jammu and Kashmir, Himachal Pradesh and Uttarakhand, the reference date has been fixed as October 1, 2026.

**<><>CB/ANUPAM/E-in-C/IANS/0542**

**TRIPTI::JAIRAJ MP-I 01.04.2026**

**PARLIAMENT TODAY**

The Lok Sabha is scheduled to discuss the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026 today. It will amend the Foreign Contribution (Regulation) Act, 2010. The Lower House is also scheduled to discuss the Jan Vishwas (Amendment of Provisions) Bill, 2026 today. It will amend certain enactments for decriminalising and rationalising offences to further enhance trust-based governance for ease of living and ease of doing business.

In the Rajya Sabha, the Central Armed Police Forces (General Administration) Bill, 2026 is scheduled for discussion. The Insolvency and Bankruptcy Code (Amendment) Bill, 2026 is also scheduled to be taken up in the Upper House today.<><><>

**<<>> ANUPAM MISHRA/0439**

**TRIPTI MP-II 01.04.2026**

**IPL**

In IPL Cricket, debutant Cooper Connolly's unbeaten 72 runs helped Punjab Kings beat Gujarat Titans by three wickets in the fourth match of the tournament at Maharaja Yadavindra Singh International Cricket Stadium at Mullanpur in New Chandigarh last night. Earlier, put into bat, Gujarat Titans scored 162 for six in the stipulated 20 overs. Cooper was declared Player of the Match.

Today, Lucknow Super Giants will take on Delhi Capitals in the fifth match of the IPL Cricket at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium, in Lucknow. The match will begin at 7:30 PM.

**BIMAL/ CB/NET/ 0433**

**JEETENDRA::AK NP-I 31.03.2026**

**PIYUSH GOYAL PRESS MEET**

Senior BJP Leader and Union Minister Piyush Goyal released documents named Chargesheet which contained allegations relating to the DMK Government at Chennai. Speaking to the media, he said that this election will be a turning point in the State's history. Describing the various issues including law and order problems, crimes and non implementation of electoral promises, he said that DMK functionaries were involved in several cases against women, children, youth, farmers and dalits. Accusing the DMK Government of irregularities he said that the party was interested in dynastic rule which weakened the performance of the Government.<><><>

**Joy/Chennai/Mail/0311HRS**

**JEETENDRA::AK NP-I 31.03.2026**

**MAHA -NAXAL SURRENDER**

In Maharashtra Naxalites carrying a total bounty of 30 lakh rupees surrendered before the Gadchiroli police today

This is a significant move just after the day Union Home Minister Amit Shah's statement in Lok Sabha about ending naxalism by 31st March

2026. Superintendent of Gadachiroli Police Mr. Neelotpal informed that with this surrender today , only 6 armed uniformed cadre of naxalite are remaining to surrender in the Gadchiroli district . He appeal them to surrender before the police or to face the armed actions. All the 9 Naxalites who surrendered today were working in Indravati Regional Committee and National Park Regional Committee in Chhattisgarh. Gadchiroli police have welcome them into the mainstream by circulating the copies of Indian constitution.

**JayantGadchiroli/Dhananjay/Nagpur/MAIL/2337HRS**

**GAURAV EP-I 31.03.2026**

**EVE IMD- WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for thunderstorms accompanied by lightning and gusty winds over Madhya Maharashtra, Marathwada, Chhattisgarh, Telangana and Vidharbha for tomorrow. The Met department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds tomorrow over Coastal Andhra Pradesh, Interior Karnataka, Jharkhand, Madhya Pradesh, Odisha, North Eastern Region and Sub Himalayan West Bengal and Sikkim. Similar conditions are expected to prevail over Coastal Karnataka, East Rajasthan, Kerala, Mahe and Konkan and Goa tomorrow.

**<><>ISHANI/1958 HRS**